చీర్యాల్ లక్ష్మీనర్సింహ స్వామివారి సేవలో నవీన్ మిట్టల్ దంపతులు

కీసర, నవంబర్ 3 : చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారిని ఆదివారం రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ దంపతులు దర్శించుకున్నారు. నవీన్‌మిట్టల్ దంపతులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, ధర్మకర్త శ్రీహరి గౌడ్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి నవీన్‌మిట్టల్ దంపతులు స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వారిని ఆలయ చైర్మన్, ధర్మకర్త శాలువాలతో సత్కరించి వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు. స్వామివారి జ్ఞాపికను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ.. చీర్యాల్ లక్ష్మీనర్సింహ స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

అన్ని డివిజన్ల సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



న్యూ అంబేద్కర్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్,నవంబర్ 3 : అన్ని డివిజన్ల సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ న్యూ అంబేద్కర్‌నగర్‌లో రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శాంతీసాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్‌నగర్‌లో ఇప్పటి వరకు భూగర్భడ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లు వేశామన్నారు. మిగిలిన పనులను దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మిఠల్ యాదవ్, భూపాల్‌రెడ్డి, బ్చుచన్నగౌడ్, రామకృష్ణ, అశోక్, గణేశ్, మంగోల్ శివ, రాంచందర్, మారయ్య, పాండు నాయక్, రాజేశ్, శివ, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో కంటి అద్దాలు పంపిణీ

బీఆర్ఎస్ నాయకులు నెర్ధం భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంబటి జగదీశ్, సత్యరాజ్ గౌడ్, ప్రసాద్, శ్రీకాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

మల్లాపూర్ : డివిజన్‌లోని తిరుమల మిలీనియం అపార్ట్‌మెంట్ వాసులు ఆదివారం తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. వెంటనే ఎమ్మెల్యే కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం తిరుమల మిలీనియం ఫేస్-2ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్ట్రీట్‌లైట్స్, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ సమస్యలను అపార్ట్‌మెంట్ వాసులు ఎమ్మెల్యేకు వివరించారు. అదేవిధంగా పక్కనే ఉన్న కంపెనీల నుంచి వాయు కాలుష్యం ఎక్కువగా వస్తుందని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

యాదాద్రిలో ఎమ్మెల్యే పూజలు

కార్తికమాసం సందర్భంగా యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారిని ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు ఆశీర్వచనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సాయి జన్‌శేఖర్, నేమూరి మహేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, మిఠల్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



రైల్వే వంతెన పనులను పూర్తి చేయండి

- ఘట్‌కేసర్‌లో జేఏసీ, ప్రజా సంఘాల నిరసన

ఘట్‌కేసర్,నవంబర్ 3 : ఘట్‌కేసర్‌లోని రైల్వే వంతెన నిర్మాణ పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ జేఏసీ, ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తావద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్‌లో రైల్వే వంతెన నిర్మాణ పనులు గత 15 ఏండ్లుగా పూర్తి కావడం లేదని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు హనుమాన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అన్నూబాయ్, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కురుమల అలయ్ బలయ్..



బీరప్పగుడి వద్ద అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కురుమ సంఘం సభ్యులు

మల్లాపూర్, నవంబర్ 3 : మల్లాపూర్‌లో డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తా సమీపంలోని బీరప్ప గుడి వద్ద ఆదివారం కురుమల అలయ్ బలయ్, వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్ణం రాజేశ్ కురుమ సంఘం సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రేవూరి కిష్టయ్య, మల్లేశ్, మల్లాపూర్ అధ్యక్షుడు బక్కయ్య, గట్టయ్య, శ్రీనివాస్, పర్వతాలు, మల్లేశ్, వీరేశ్, శ్రీశైలం, లింగం, కోటి, వీరస్వామి, రాము, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కుంటను పరిశీలించిన కార్పొరేటర్

వినాయకనగర్ డివిజన్‌లో బతుకమ్మ కుంటను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తదితరులు

నేరేడ్‌మెట్, నవంబర్ 3: వినాయకనగర్ డివిజన్‌లోని బండచెరువు బతుకమ్మ కుంటను ఆదివారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పరిశీలించారు. బతుకమ్మ కుంట వద్ద ఈనెల 7న బీహార్ వాసులు నిర్వహించే ఛాట్ పూజ ఏర్పాట్లను పరిశీలించారు. జీహెచ్ఎంసీ సిబ్బంది బతుకమ్మ కుంట వద్ద శుభ్రపరచడంతో బీహారీలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీ నూతన కమిటీ

అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్, నవంబర్ 3 : చర్లపల్లి డివిజన్ అంబేద్కర్‌కాలనీ నూతన కమిటీని ఆదివారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యామల రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా బుక్యా వీరన్న(బీవీ పాల్) కార్యవర్గ సభ్యులుగా పరమేశ్, మౌలానా, శ్రీకాంత్, శేఖర్, రాధాకృష్ణ, శంకర్, చక్రపాణి, హరికృష్ణ, అశోక్, యాదగిరి, భాస్కర్‌లను ఎన్నుకున్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

రామంతాపూర్, నవంబర్ 3 : ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం అడప భరణి శిష్యబృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. వినాయక కౌతం, శివకౌతం, రామాయణం, రామదాసు కీర్తన, పుష్పాంజలి, నిమశ్శివాతేయ్, అందరికీ అభయమిచ్చు, జతిస్వరం, తదితర కీర్తనలకు కళాకారులు కూచిపూడి నృత్యం చేసి అలరించారు. ధృవిక, రచన, కీర్తన, నిహారిక, నందిని, శిరీష, అద్భుతి, వేదశ్రీ, లావణ్య, హాసని, మనోజ్ఞ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

నల్లా లీకేజీకి చెక్

కీసర బంగారుమైసమ్మ ఆలయం వద్ద నల్లా మరమ్మతు పనులు చేయిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి

కీసర, నవంబర్ 3: కీసరలోని బంగారుమైసమ్మ ఆలయం వద్ద నల్లా లీకేజీపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'నల్లా లీకేజీతో భక్తుల అవస్థలు' అనే శీర్షకన కథనం ప్రచురితమైంది. దాంతో వెంటనే స్పందించిన బంగారుమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ల సత్యనారాయణ ఉదయం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి నల్లా లీకేజీ మరమ్మతు పనులను దగ్గరుండి చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుడుం శ్రీనివాస్, మొరుగు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ శానిటేషన్ డీఈఈగా ప్రశాంత్

కాప్రా, నవంబర్ 3 : కాప్రా సర్కిల్ శానిటేషన్ డీఈఈ(ఎస్‌డబ్లూఎం) కే.లావణ్య బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసీ ప్రాజెక్టు విభాగానికి ఆమెను బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ ఆదివారం కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో వికారాబాద్ మున్సిపాలిటీలో శానిటేషన్ డీఈఈగా విధులు నిర్వహిస్తున్న ఎస్.ప్రశాంత్‌ను నియమించారు.

పేదింటి బిడ్డకు పుస్తె, మట్టెలు అందజేత

ఎల్బీనగర్, నవంబర్ 3: ఆపన్నులకు ఉప్పల ఫౌండేషన్ ఎళ్లవేలలా అందుబాటులో ఉంటుందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం నాగోలులోని తన నివాసంలో వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మీ దంపతుల కుమార్తె కీర్తి వివాహం కోసం పుస్తె మట్టెలు, చీరగాజులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు తమ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రజినీకాంత్, లోకేశ్ పాల్గొన్నారు.

కీసరగుట్టలో 'కార్తిక' సందడి

- భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

గర్భాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు, స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచియున్న భక్తులు

కీసర, నవంబర్ 3 : కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామివారి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్తిక మాసంతోపాటు ఆదివారం సెలవు కావడంతో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో శ్రీ మూలవిరాట్‌కు అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. దేవస్థానం వారు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నేరుగా కాశీ విశ్వేశ్వరాలయం, నాగదేవత, లక్ష్మీనర్సింహస్వామివారిని దర్శించుకున్నారు. శివలింగాలకు పాలు, తేనేతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు.

నేడు సామూహిక దీపోత్సవం.. మంత్రి కొండా సురేఖ రాక

కార్తికమాసం సందర్భంగా రాష్ట్రంలోని శివాలయాల్లో నిర్వహించనున్న సామూహిక దీపోత్సవంలో భాగంగా సోమవారం కీసరగుట్టలోనూ దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మహిళలకు మంత్రి పసుపు, కుంకుమ, జాకెట్టు, గాజులు, ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో అభిషేకం టిక్కెట్లు

కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక పూజల కోసం భక్తులకు ప్రత్యేకంగా అభిషేకాలు, దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో లభించనున్నాయి. ఈ సేవలు ప్రతి ఆది, సోమవారం మరియు కార్తికపౌర్ణమి రోజున అందించబడతాయన్నారు. భక్తులు keesaragutta.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని నిర్వాహకులు సూచించారు.

కురుమల సంక్షేమానికి కృషి చేస్తా..: ఎంపీ ఈటల

రామంతాపూర్, నవంబర్ 3 : కురుమల సంక్షేమానికి కృషి చేస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఉప్పల్ కురుమ సంఘం కార్యవర్గ ప్రతినిధులు ఆదివారం ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కురుమల రాజ్యాధికారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు. సంఘం నాయకులు గొరిగె కృష్ణ,గొరిగె మల్లేశ్, రాజు, వెలుగుట్ట దేవస్థాన చైర్మన్ జన్ని రఘు, జంగయ్య, వెంకటేశ్, కృష్ణ, మహేశ్, మహేందర్, ఐలయ్య, బీరప్ప, నర్సింహ,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధే లక్ష్యం

హయత్‌నగర్, నవంబర్ 2 : కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయమని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్‌లోని శ్రీనివాసకాలనీలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి..

శామీర్‌పేటలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

మేడ్చల్, నవంబరు 3 : విద్యుత్ లైన్ సమస్యలను పరిష్కరించాలని పలువురు వినియోగదారులు అధికారులకు విన్నవించారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్‌శాఖ ఆదివారం వినియోగదారుల సమస్యలపై మేడ్చల్ విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో సదస్సు నిర్వహించింది. ఈ సందర్భంగా ఏడీఈ రాజమల్లేశ్, ఏఈ రాంబాబు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఇంటి పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌లను సరి చేయాలని, కొత్త లైన్‌లు ఏర్పాటు చేయాలని పలువురు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వినియోగదారులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులు నివేదించి, వారి సూచనల మేరకు చర్యలు తీసుంటామని వివరించారు.

శామీర్‌పేటలో..

శామీర్‌పేట విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఏడీఈ అశోక్‌రావు ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు జరిగింది. పలువురు వినియోగదారుల కొత్త లైన్‌లు, వదులుగా ఉన్న విద్యుత్ లైన్‌లను సరి చేయడం, లో వోల్టేజీ తదితర సమస్యలపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శామీర్‌పేట, ఆలియబాద్ ఏఈలు అశోక్‌రావు, వెంకటనారాయణ, సబ్ ఇంజినీర్లు శ్రీధర్, దినకర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు : ఘట్‌కేసర్ ఏడీఈ

ఘట్‌కేసర్ : ఘట్‌కేసర్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏడీఈ వై.విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఘట్‌కేసర్ విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో జరిగిన వినియోగదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కారానికి సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రాలు, వివిధ కాలనీలకు చెందిన 13 మంది వినియోగదారులు సమస్యలపై ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో నారపల్లి, ఘట్‌కేసర్, మేడిపల్లి, పీర్జాదిగూడ ఏఈలు ప్రదీప్‌కుమార్, బలరాం, హరినాథ్, సత్యనారాయణ,ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో వినియోగదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
O.S. No. 137 OF 2024

Between:
1. Mr. Casula Rohit,S/o Late C. Vinod Kumar
2. Mrs. Casula Surekha,W/o Late C. Vinod Kumar
3. Ms. Casula Anusha,D/o Late C. Vinod Kumar
R/o. Plot No. 46/1, Dhanalaxmi Society, Mahendra Hills, East Marredpally, Maredpalle, Nehrunagar, Hyderabad.
...Plaintiffs

And
1. Mandal Revenue Officer, Shamirpet (M), Medchal- Malkajgiri (D)
2. Mandal Revenue Officer, Keesara (M), Medchal-Malkajgiri (D)
3. Mandal Revenue Officer, Shadnagar (M), R.R.Dist.
4. All concerned ...Defendants

To,
All Concerned, Hyderabad.

Whereas the above-named Plaintiffs have filed the above Suit for Declaration to declare that the Plaintiffs as legal heirs and successors of Late Sri. C Vinod Kumar against the Defendants and case is posted to 30.12.2024 at 10:30 am for appearance of "All Concerned". If you fail to appear either in person or through an advocate the matter will be heard and decided Exparte.

By order of the Court
Counsels for Plaintiffs
Sd/- Gautham Polusany,
Advocate